# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు




వివరాలు లోపలి పేజీల్లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 10 డిసెంబరు , 2024 | పేజీలు :07

# రోడ్లన్నీ గుంతలే....!
# నడిచేదెలా సార్...?

**ఏండ్లు గడుస్తున్న మారని రోడ్డు దుస్థితి, పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు,**

**- తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నా వాహనదారులు,ప్రజలు**

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో గ్రామాలకు బీటీ, సీసీరోడ్ల నిర్మించాయి. అందులో భాగంగా జగిత్యాల మండల మోతే గ్రామం నుంచి వెల్దుర్తి వరకు గతంలో కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారు. మోతే నుంచి వెల్దుర్తి మీదుగా బావజీపల్లె, గోల్లపల్లె, వంజరిపల్లె, నర్సింగాపూర్ గ్రామాలకు నిత్యం వందలలో వాహనాల రాకపోకలు కొనసాగిస్తుంటారు. కాంట్రాక్టర్ లోపమా ఏమో తెలియదు కాని కొన్ని నెలలలోనే మోతే వెల్దుర్తి గ్రామాల మధ్య రోడ్డు పరిస్థితి గుంతలమయం కావడంతో ప్రజలు, వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంకు రాకపోకలు సాగించడానికి ఐదు గ్రామాల ప్రజలు ఈ రోడ్డు ముఖ్యమైనది. ఈ గ్రామాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో గ్రామాల ప్రజలు ఆటోలలో, ద్విచక్ర వాహనాలలో ప్రయాణం



చేస్తుంటారు. పట్టింపు లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ఉంటున్నారని వాహనదారులు వాపోతున్నారు. గుంతలమయమైన రోడ్డు పై ప్రయాణించేటప్పుడు పలువురు వాహనదారులు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి తీవ్ర గాయాలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించలేదని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. రహదారి గుండా గుంతలే....! పోయేది ఏట్లానే సర్...? అని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జగిత్యాల నియోజవర్గ, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మోతే గ్రామం నుంచి వెల్దుర్తి గ్రామాల మధ్య రోడ్డును మంజూరు చేసి వీలైనంత తొందరగా రోడ్డును మరమ్మత్తు పనులు చేయాలని ఆయా గ్రామా ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

**– ఆదిత్య ఆర్ & బి ఏఈఈ**

**జగిత్యాల మండలం :** జగిత్యాల మండలం మోతే గ్రామం నుంచి వెల్దుర్తి మధ్య రోడ్డు కొన్ని సంవత్సరాల నుంచి గుంతాలతో అధ్వానంగా తయారయ్యిందని ఎవరు కూడా పట్టించుకోవడం లేదనీ వెల్దుర్తి, బావజీపల్లె, గోల్లపల్లె, వంజరిపల్లె, నర్సింగాపూర్ గ్రామాల ప్రజలు, వాహనదారులు విమర్శిలు చేస్తున్నారని జగిత్యాల మండలం ఆర్ & బి ఏఈఈ ఆదిత్య వివరణ కోరగా ఇప్పటికే రోడ్డు మరమ్మత్తు పనులకు ఆదేశాలు వచ్చాయని కాని కాంట్రాక్టర్ కు నిధులు మంజూరు కాకపోవడంతో ప్రారంభించాల్సిన పనులు ఆగిపోయాయని నిధులు మంజూరు కాగానే రోడ్డు మరమ్మత్తు పనులు మొదలు పెడతానని కాంట్రాక్టర్ చెప్పారని జగిత్యాల మండలం ఆర్ & బి ఏఈఈ ఆదిత్య తెలిపారు.

# బస్టాండ్ లేదు..షెల్టరు లేదు..!



**మండల కేంద్ర బస్టాండ్ కల ఇప్పటికైనా నెరవేరేనా**

**కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బస్టాండ్ నిర్మాణం జరుగునా..?**

**ప్రజాపక్షం/దండేపల్లి :** దండేపల్లి మండల కేంద్రంలో బస్టాండ్, షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. విద్యా ర్థులు, మహిళలు రోడ్డుపైనే బస్సుల కోసం పడిగాలపులు కాయాల్సివస్తుంది. అనేక సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇక్కడ బస్టాండ్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటలే అయ్యాయని స్థానికులు అంటున్నారు. మండల కేంద్రానికి బస్టాండ్ ఏర్పాటు మాట ఎన్నో రోజుల నుండి కలగానే మిగులుతుంది. ఆర్‌టిసి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు బస్టాండ్ నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మండల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రం నుండి నిత్యం హైదరాబాద్‌కి పదుల సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. మండలం నుండి హైదరాబాద్, కరీంనగర్‌లో చదువు కోసం వందలాది మంది విద్యార్థులు ప్రయాణం సాగిస్తున్నారు. బస్టాండ్ లేకపోవడంతో రాత్రి పూట బస్ కోసం రోడ్డు పక్కన నిలబడి ఏదురుచూడం జరుగుతుంది. మండలంలో ప్రస్తు తం జనాభా పెరగడంతో అందకు తగిన మౌలిక వసతులను కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమవుతున్నారు. ఎంతో అవసరమైన బస్టాండ్‌ను, ప్రయాణికులు ఉండేందుకు షెల్టర్‌ను ఇక్కడ నిర్మించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు మండల కేంద్రానికి స్కూళ్లు, కాలేజీలకు వస్తున్నారు. ఉదయం, సాయంత్రం వచ్చు వెళ్లే సమయంలో బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షించాల్సి వస్తుంది. గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి తిరిగి వెళ్లేందుకు బస్సుల కోసం రోడ్డుపైనే నిల్చుంటున్నారు. బస్టాండ్ మాట అటుంచితే కనీసం బస్ షెల్టర్‌నైనా ఏర్పాటు చేయక పోవడంపై ప్రయాణికులు, మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు ఏర్పాటుతో దండేపల్లి మండల కేంద్ర రూపురేఖలు కూడా మారనున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బస్టాండ్, బస్ షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు సంఘీభావం

## మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి





**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వెళ్లి నిరాహార దీక్షలు జిల్లా అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు నిరసనను ఆపబోమని నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా చౌక్‌లో నిరసన చేస్తున్న ఉద్యోగులకు సోమవారం మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యోగులకు వేతనంతో కూ డిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా గుట్కా దందా..

**కిరాణా దుకాణాలు,పాన్ డబ్బాలలో యధేచ్ఛగా అమ్మకాలు..**

**నిషేధాన్ని క్యాచ్ చేసుకుంటున్న దుకాణందారులు..**

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** గుట్కా ఉత్పత్తులపై రాష్ట్రంలో నిషేధం ఉన్నా...కొంతమంది వ్యాపారులు పోలీసుల కన్నుగప్పి విక్రయాలు చేస్తున్నారు.కొందరు వ్యాపారులు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి గుట్కాలు,నిషేధిత పొగాకు ఉత్పత్తులు తీసుకుచ్చి విక్రయాలు చేస్తున్నారు. నోటి,గొంతు క్యాన్సర్ కారణమవుతున్న గుట్కాలను రాష్ట్రంలో నిషేదం.కానీ పోగాకు అలవాటు పడిన వాళ్లు..మానలేక బానిసలవుతున్నారు.దీన్ని ఆసరా చేసుకొని వ్యాపారులు గుట్కాలను విక్రయిస్తున్నారు.ఏ కిరాణ షాపులో చేసినా..ఏ పాన్ డబ్బాలోకి తొంగి చూసినా గుట్కా ప్యాకెట్ లు దర్శనమిస్తాయి. నిషేధం పేరు చెప్పి వ్యాపారులు గుట్కా ప్యాకెట్లను అధిక ధరకు విక్రయిస్తున్నారు.గుట్కాల పై నిషేదం ఉన్నా పాన్ మసాల పేరుతో గుట్కాలను విక్రయిస్తున్నారు.పోలీసులు సర



ఫరా,ఉత్పత్తిపై దృషి కేంద్రీకరించారు.కానీ విక్రమాలను మాత్రం పట్టించుకోవడం లేదు. అడపదడపా పోలీసులు దాడులు చేస్తున్నా ..వాళ్ల కన్ను గప్పి కిరాణా దుకాణాలు,పాన్ డబ్బాలలో విక్రయాలు చేస్తున్నారు.

**యదేచ్ఛగా అమ్మకాలు...** నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో నిషేధిత గుట్కా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ వ్యాపారస్తులు అక్రమ గుట్కాను అమ్మేస్తున్నారు.ఆయాపాన్‌డబ్బాలలో,దుకాణాలలో ముందు వరుసలో పాన్ మసాలాలు పెట్టి, చాటుగా తంబాకు గుట్కాలను వినియో గదారులకు అందజేస్తున్నారు. స్వేచ్ఛగా గు ట్కాను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటు న్నారు.

**నిషేధాన్ని క్యాచ్ చేసుకున్న అక్రమార్కులు..** రాష్ట్రంలో ప్రభుత్వం నిషేదించిన సంగతి తెలిసిందే. కాగా ప్రభుత్వం నిషస్త్రదించిన గుట్కాను అక్రమంగా క్యాచ్ చేసుకుంటున్నారు. అక్రమార్కులు,గుట్టుచప్పుడు కాకుండా గుట్కా ప్యాకెట్లను అధిక ధరలకు వినియోగదారులకు అమ్మేస్తున్నారు.ఎందుకు ఇంత ధర అని అడిగితే రాష్ట్రంలో నిషేదం నుండి దొంగ చాటుగా రిస్కు చేసి అమ్ముతున్నాం కాబట్టి ఇంత ధర కొంటె కొనండి లేకపోతే లేదు అంటూ అక్రమార్కులు కరాకండిగా సమాధానం చెప్పి డబ్బులను దండుకుంటున్నారు.అక్రమ గుట్కా దందా చేస్తూ వారి వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరు కాయలుగా మార్చుకుంటున్నారు.ఇకనైనా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు,పోలీసు యంత్రాంగం పాన్ డబ్బాలు,దుకాణాలపై దాడులు నిర్వహించి అక్రమ గుట్కా దందాను నిరోధించాలని,ప్రజలను గుట్కా బారి నుండి రక్షించలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



## మెరిసిన ఆదిలాబాద్ జట్టు..

**ప్రజాపక్షం/నేరడిగొండ:**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో గత మూడు రోజులుగా జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 సాఫ్ట్బాల్ పోటోల్లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బాలికల జట్టు ప్రత్యేక ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించరని కెజిబివి ఎస్ఒ రజిత తెలిపారు.ఈ పోటీల లో నేరడిగొండ కెజిబివి విద్యార్థినిలు పాల్గొని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పేరును నిలబెట్టారని అన్నారు.ఈసందర్భంగా విద్యార్థినులను పిఇటి స్నేహ ను ఉపాధ్యాయ బృందం అభినందించా రు.

## బయో కెమిస్ట్రీ సదస్సులో వైద్య విద్యార్థులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పంజాబ్ రాజస్థాన్ రాష్ట్రాల రాజధాని చండీగర్ లో ఈనెల 4 నుండి 7 వరకు జరిగిన 50వ జాతీయ బయో కెమిస్ట్రీ సదస్సులో రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు.కళాశాల బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సల్వాజి రిషి రావు,హర్షవర్ధన్,సాత్విక్, అభిరామ్,సుదీప్,సృజన, అనూష,అన్ను లు న్యూరో బయో కెమిస్ట్రీ విటమిన్డి మరియు హెవీ మెంటల్ టాక్సిసిటీ పై చేసిన పరిశోధనలను సదస్సులో ప్రదర్శించారు.వీరి ప్రదర్శన ను వీక్షించిన జాతీయ,అంతర్జాతీయ శాస్త్రవేత్తలు ,నిపుణులు విద్యార్థులను అభినందించారు.జాతీయ స్థాయి సదస్సులో పాల్గొని తమ ప్రతిభను చాటి తమ కళాశాలకు గర్వకారణంగా నిలిచారని వైద్య విద్యార్థులను వారికి దశనిర్దేశించేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ వర్ధన్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.తాము ఇలాంటి సదస్సులో పాల్గొనడానికి ప్రోత్సహించిన ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ లతో పాటు కళాశాల అధ్యాపక బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.




## బయో సైన్స్ టెస్టులో విద్యార్థిని ప్రతిభ



**ప్రజాపక్షం/రామడుగు:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం తెలంగాణ బయో సైన్స్ ఫోరం సభ్యులు నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్లో ఆదర్శ పాఠశాలకు చెందిన కె.రశ్మిత (10)వ విధ్యార్థిని పాల్గొని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ కోల రమేష్, ఉపాధ్యాయులు రత్నాకర్, సుజాత, అధ్యాపకులు కలిసి విధ్యార్థిని అభినందించారు.

## జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/దండేపలి:**జాతీయ క్రికెట్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ దండేపల్లి మండలం లింగాపూర్ నుంచి ముగ్గురు విద్యార్థులు జీవన్, ఉపేందర్, ఆంజనేయ, శివప్రసాద్ ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రామగిరి రమేష్ సోమవారం తెలిపారు. వీరు చండీగఢ్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను పిడి ముత్యం మహేందర్, ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/తాండూర్:**మంచిర్యాల జిల్లా లక్షేటిపేటలో ఈ నెల 8వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్ని షిప్, తైక్వాండో పోటీల్లో మండలంలోని విద్యాభారతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు, కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో 9,10,13 సంవత్సరాల కటాస్ విభాగంలో కోట లక్ష్మి నిహారిక, పులగం నందితా, కామని నక్షత్ర అలాగే 12,13 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో సార్ల మోక్షిత్, గంధ శ్రీ విశ్వక్ తేజ్ లు బంగారు పతకాలు సాధించగా 11,12 సంవత్సరాల స్పారింగ్ విభాగంలో రాజ్ పురోహిత ధనరూప్ సింగ్, కస్తూరి శివ చరణ్లు కాంస్య పతకాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సరోజిని, పిఇటిలు, ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ సెక్రెటరీ రాజేష్, ఇప్ప శ్రావణిలు అభినందించారు.



**బెల్లంపల్లి :**ఈనెల 4వ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలోని గురునానక్ గార్డెన్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే ఛాంపియన్షిప్ 2024లో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి 11మంది విద్యార్థులు పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. ఇందులో అలోక్ (గోల్డ్), పునీత్ గగన్ (బ్రాంజ్ మెడల్), హర్షిత్(సిల్వర్), రిత్విక్ (బ్రాంజ్ మెడల్), వశీకరణ్ (సిల్వర్), వైష్ణశ్రీ (సిల్వర్), సుష్మశ్రీ (సిల్వర్), ప్రశంస (సిల్వర్), ప్రణతి (గోల్డ్ ), సహస్ (సిల్వర్), శ్రీనివాస్(సిల్వర్) పథకాలు సాధించారని ఆయన తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ రాజారమేష్, కరాటే మాస్టర్ స్రవంతి, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ యాదవ్, సంతోష్ యాదవ్ ఉపాధ్యాయులు అభినందించారు.



## జీవశాస్త్రం పరీక్షలో కస్తూర్బా విద్యార్థి ప్రతిభ

**ప్రజాపక్షం/ముత్తారం :** జీవశాస్త్రం ప్రతిభా పరీక్షల పోటీలలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన టి సహస్ర అనే విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి గెలుపొందారు.ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం జీవ జీవశాస్త్రి ప్రతిభ మండల స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించగా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కు చెందిన విద్యార్థి టి. సహస్ర పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి సహస్ర ని, జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాధిక ను కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈనెల 18వ తేదీన జిల్లా స్థాయిలో జరగబోయే జీవశాస్త్ర ప్రతిభ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందాలని విద్యార్థిని ఆకాంక్షించారు.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావుకు బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులను, యువతను ఆసరా చేస్తూ కొంత మంది వ్యక్తులు విచ్చలవిడిగా గంజాయి, మట్కా బెల్ట్ షాపులు, నడుపుతూ యువతను మత్తులో ఉంచుతున్నారని ఆరోపించారు. వాటికి బానిసవుతున్న యువత ఆ మత్తులో స్పృహ కోల్పోయి అనేక అరాచకాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను కోల్పోతూ వారి కుటుంబాలు రోడ్డున పడేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా యువతను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం, జిల్లా అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ఆరాచకాలకు పాల్పడుతున్న స్మగ్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గేదం టీకానంద్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చాపిడి శ్రావణి, దుర్గం నిఖిల్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు

**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామ పంచాయతీలో సోమవారం రోజున పశుగణాభి సంస్థ ఆదిలాబాద్, పశు సంవర్ధక శాఖ మంచిర్యాల ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధినివారణ చికిత్సలు, సూడి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సిబ్బంది, సంజీవ్, గోపాల మిత్ర సూపర్ వైజర్ మంచిర్యాల రవి, రోటిగూడ కేంద్రం గోపాల మిత్ర సిలివేరి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 50 పాడి పశువులను పరీక్షించి మందులు పంపిణీ చేసి పాడి పశువుల అభివృద్ధి పైన పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

## పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడికి షోకాజ్ నోటీస్



**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఇరుగురాల శేఖర్ కు ఆ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు సోమవారం షాకాజ్ నోటీసును కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి శేఖర్ పై ఎందుకు అకారణంగా చేయి వేసుకొన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పెద్దల దృష్టికి వెళ్ళింది. వారి ఆదేశాల మేరకు ఎందుకు పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి తొలిగించవద్దో వివరణ ఇవ్వాలని షాకాజ్ నోటీసు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరణ 24 గంటల్లో ఇవ్వాలని, లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో వెల్లడించారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం...

**ప్రజాపక్షం/మంథని:**ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నరకం వడ్లకు రూ.500ల బోనస్ను అందించడం హర్షనీయమని మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన రైతులు, కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం గుంజపడుగు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రూ.500బోనస్ రైతుల ఖాతాల్లో జమ కావడంపై సీఎం రేవంత్రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్నరకం వడ్లకు రూ.500బోనస్ను ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస ప్రభుత్వం తాజాగా రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ చేయడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊదరి లక్ష్మి లచ్చన్న, నాయకులు బొల్లి శంకర్, రాజేందర్, రాము, సాధుల శ్రీనివాస్, ఊదరి రాజుతో పాటు రైతులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని యువకుడు మృతి

**ప్రజాపక్షం/గంభీరావుపేట:**మండలంలోని కోత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ ముస్తాకీ బాబా (18) గతంలో బైక్ యాక్సిడేంటు జరిగిందని అప్పట్టి నుండి కడుపు నోప్పిగ ఉంటుందని. కొన్ని రోజుల నుండి విపరితంగా కవటంతో ఆసుపత్రి పోయే స్థోమత లేక స్థానిక వైద్యుడి వద్ద వైద్యచేసుకొ మందులు వాడిన నోప్పి తగ్గక పోవటంతో మనస్తపనికి గురై సోమవారం ఉదయం ఇంటి నుండి వేల్లి గ్రామా శివారులోని మావిడి చెట్టుకు ఉరీ వేసుకొని మృతి చెందినట్లు మృతుని తండ్రి రషీక్ పిర్యదు మెరకు కేసు నయోదు చెసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## సిఎం కప్ టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్ల పర్యవేక్షణ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా మంగళవారం నుండి 12.12.24 వరకు నిర్వహించే సిఎం కప్ పోటీలను పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సోమవారం ఎన్టిఆర్ మైదానంలో పర్యటించి,మైదానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు ఎలాం టి అసౌకర్యాలు తలెత్తకుండా.అన్నిరకాలుగాఏర్పాట్లుచేస్తున్నాంఅన్నారు.అథ్లేటిక్స్,ఖో.ఖో,కబ్బడి,వాలీబాల్,ఫుట్బాల్, యోగ ఆ సనాలు పోటీలు నిర్వహణ ఉంటు ందని ఇట్టి ప్రజ లుగమనించి ఆసక్తి ఉన్నవా రు పాల్గొనాలని కోరారు.సానిటరీ ఇన్స్పెక్టర్ , ఇ న్చార్జీ వ్యాయమ ఉపాధ్యాయులు,పలువురు ఉ న్నారు.

## నేటి నుండి సిఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహించనున్న సీఎం కప్ 2024 పోటీలను మండల స్థాయి కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు ముత్తారం వ్యా ప్తంగా ఉన్న యువతి, యువకులకు మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించనున్నఎంపిడిఒ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం కప్ 2024 ఆటల పోటీల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతి, యువకులకు జిల్లా స్థాయిలో 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహిస్తారని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఈనెల 27 నుండి జనవరి 2 వతేదీ వరకు రాష్ట్రస్థాయి లో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.)

## జూనియర్ కళాశాలను సందర్శించిన నోడల్ ఆఫీసర్

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ పాఠశాల, ఇంటర్ కళాశాలను కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం సోమవారం సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన కళాశాల అడ్మిషన్ రిజిస్టర్‌ను పరిశీలించారు. టీచింగ్ డైరీలను సబ్జెక్టుల వారీగా సిలబస్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సాయి బాబా, సీనియర్ అధ్యాపకుడు రవీందర్, సాయిలు, నరేష్, అవినాష్, రాజ్‌కుమార్, అధ్యాపక సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక


ప్రజాపక్షం/నందిపేట్:నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా స్కూల్‌కి చెందిన ఇద్దరు విద్యార్థినిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పాఠశాలకు చెందిన గంగోత్రి, రస్మిలు జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి అందుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారనిఆమెతెలిపారు.

## 18న ధర్నాచౌక్ వద్ద రైతు ధర్నా

### ఎఐకెఎంఎస్ భూమయ్య

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించటంలో విఫలమవుతున్నారు. ఎన్నికల్లో వారిచ్చిన హామీలను అమలుకు కాలయాపన చేస్తున్నారు. నమ్మిన రైతన్న నట్టేట ముంచుతున్నారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతుంది. పుట్టెడు కష్టాలతో అప్పులు చేసి వేసిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పుల పాలవుతున్నారు .అన్నదాతల ఆవేదనలు పాలకులు చెవికెక్కడం లేదు. వ్యవసాయ అనుబంధ రంగలైన పాడీ పరిశ్రమ, గొర్రె, మేకల మత్స్యశాఖలకు తదితరరంగాలకు తగిన నిధులు కేటాయించక ఆ రంగాల రైతులు కాంట్రాక్ట్, మధ్య దళారుల మోసాలకు గురవుతున్నారు. ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో 18న ధర్నాచౌక్ వద్ద రైతు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సు రైతులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని భూమయ్య కోరారు. సమ ఆవేశంలో నాయకులు సాయిరెడ్డి, సాయిలు, ఎర్రన్న, బాబురావు, గంగాధర్ పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో ‘ఫుడ్ ఫెస్టివల్’



ప్రజా పక్షం /వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల లో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కు మండల విద్యాధికారి బన్నాజీ ముఖ్యఅతిథిగా విచ్చేసి చిన్న పిల్లలు తీసుకువచ్చిన వంటకాలు రుచి చూసి పోషకాహార విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. అభివృద్ధిచేసి చూపిస్తాం

### * జువ్వాడి నర్సింగ రావు.

ప్రజాపక్షం/ మల్లాపూర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా అండగా ఉండి గ్రామాలన్నింటిని అభివృద్ధే ధ్యేయంగా చేసి చూపిస్తామని కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మ దిన వేడుకల్లో నర్సింగరావు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే వేలాది కోట్ల రూ.ల నిధులు విడుదల చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగానే మల్లాపూర్ మండలానికి 12.50 కోట్ల నిధులను కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. అధికారం కోసం పాకులాడే కొందరు తమ పార్టీలోనే ఉంటూ ప్రతిపక్ష పార్టీలకు చేయి అందిస్తూ పార్టీ కి వెన్నుపోటు పొడిచేల వ్యవహరిస్తున్నారని అన్నారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ తాము కాంగ్రెస్ పార్టీ నాయకులమే అంటూగ్రూపులు కడుతున్నారని వారికి కొద్ది రోజుల్లోనే గుణపాఠం చెబుతామన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూస్తామన్నారు. అనంతరం పలు గ్రామాలలో నెలకొన్ని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సోమేశ్వర కమాన్ నుండి భరతమాత కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గొంద రాజేందర్, ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, నల్ల రాజన్న, భూపెల్లి దేవయ్య, నాగార్జున రెడ్డి, వెంకట్ రెడ్డి, రొండ్ల రాజరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులకు వినతి పత్రం అందజేత

### సమస్యలు పరిష్కరించే వరకూ సర్వేలు బాయ్‌కాట్

### ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు అంటగట్టకండి

### పంచాయతీ కార్యదర్శులు

ప్రజాపక్షం / గొల్లపల్లి : పంచాయతీ కార్యదర్శుల తమ సమస్యలు పరిష్కారించేదాకా తాము ఎలాంటి సర్వేలు చేయమని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించిన తరువాతనే ఇందిరమ్మ ఇండ్ల సర్వే చెపడతామని సోమవారం రోజున ఎంపిడిఒ, ఎంపిఒ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయినప్పటికీ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం . రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని గత సంవత్సరం నుంచి ఎదురు చూస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చెప్పిన అన్ని పనులను అంకిత భావంతో పూర్తి చేస్తూ,మిషన్ భగీరథ సర్వే, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్ లైన్, డిజిటల్ కార్డులు ,కుల గణన ,ఆర్థిక సర్వే ,ఎల్ఆర్ఎస్ ,ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక , సిఎం కప్, స్థానిక సంస్థల ఎలక్షన్స్ వార్డుల విభజన మొద లైనటువంటి వివిధ రకాల పనులు చేస్తున్నప్పటికీ తమ సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ అయ్యి సంవత్సరం గడిచినప్పటికి ఇప్పటి వరకు ప్రొబేషన్ డిక్లేర్ చేయలేదని, ఈ విషయం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయిన పట్టించుకోవడంలేదని తెలిపారు.గ్రామ పంచాయతీలలో నిధులు లేనప్పటికి పంచాయతీ కార్యదర్శులు తమ స్వంత నిధులతో గ్రామ పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులను యధావిధిగా చేస్తున్నామని వారు తెలిపారు.వారి పనులు చేస్తు అదనంగా ఇతర శాఖల విధులను కూడా నిర్వహిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు ఎలాంటి పథకలు ప్రవేశ పెట్టిన మొదటగా పంచాయతీ కార్యదర్శులనే ఎంపిక చేసుకుని అదనంగా పని భారం మోపుతుందని, సెలవు రోజులలో సైతం పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే చేయడంతో ఇండ్లు రానివారి నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉన్నదున ఇందిరమ్మ ఇళ్ళ సర్వే నుంచి తమను మినహాయించాలని,తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## ప్రతి ఒక్కరూ యోగా అలవాటు చేసుకోవాలి



ప్రజాపక్షం/ఎడపల్లి:యోగా అనేది దివ్య ఔషదమని, నిత్య జీవితంలో దిన చర్యగా భావిస్తే అద్భుతమైన ఆరోగ్యయోగం లభిస్తుందని, దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవర్చుకోవాలని యోగరత్న ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఎడపల్లి మండలంలోని ఠానా కలాన్ గ్రామంలో నిర్మించిన యోగ భవనంలో యోగసాధకులు, శిక్షకులు యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగరత్న ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెడుతున్నారని, దీనికి తమ తమ గ్రామాల్లో యోగ భవనాలను నిర్మించుకుంటున్నారని అన్నారు. తమ యోగ శిక్షకులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఉచితంగా యోగాను నేర్పుతున్నారని, ప్రతి ఒక్కరూ యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అత్యున్నత బహుమతి యోగా అన్నారు. మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని, యోగాతో ఆరోగ్యవంతమైన ప్రశాంతమైన జీవితాన్ని పొందుతారని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తిగా ప్రతి గ్రామంలో యోగ భవనాలు స్వచ్ఛందంగా నిర్మించుకొని గ్రామాలను ఆరోగ్య గ్రామాలుగా మార్చాలని అన్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల బీజేపీ నాయకుడు కంద గట్ల రాంచందర్ యోగ భవనం అదనపు పనుల నిమిత్తం రూ. పది వేల విరాళాన్ని యోగ శిక్షకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, శిక్షకులు , రాజారెడ్డి, అంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోర్టు తీర్పును అమలు చేయండి

ప్రజాపక్షం / హుజురాబాద్ : హుజురాబాద్‌లోని గాంధీ నగర్‌లో నడుస్తున్న విశ్వ ప్రగతి పాఠశాల యాజమాన్యం తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని హుజురాబాద్ శ్రీ వెంకట సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పులి అరవింద్ ఆరోపించారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010లో ఏడుగురు సభ్యులం విశ్వప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసుకుని గ్రీన్ సెడ్స్ పాఠశాలను ప్రారంభించామని అన్నారు. అప్పటి పాఠశాలకు ప్రిన్సిపాల్‌గా కూడా వ్యవహరించానని అన్నారు. అనంతరం కరోన సమయం వరకు పాఠశాల నడిపించామని అన్నారు. కరోనా సమయంలో రాష్ట్రమంతా లాక్ డౌన్ ఉండడంతో పాఠశాలను రెన్యువల్‌చేయలేకపోయామని అయినప్పటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను రెన్యువల్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దీనిపై కోర్టును ఆశ్రయించగా అన్ని ఆధారాలు సేకరించి వెంటనే పాఠశాలను మూసివేయాలని తీర్పు ఇచ్చిందన్నారు. తీర్పు వచ్చి 50 రోజులు గడిచినప్పటికి ఇప్పటివరకు పాఠశాలను మూసివేయకపోవడంతో పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశానని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి విశ్వప్రగతి పాఠశాల మూసివేయించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఆనాడు బలితతదేవత నేడు తెలంగాణ తల్లి ఎట్లయింది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :ఆనాడు బలి దేవత, నేడు తెలంగాణ తల్లి ఎట్లయిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం అసెంబ్లీ పాయింట్ వద్ద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోనియమ్మ జన్మదినం రోజున ప్రతి సంవత్సరం తెలంగాణ తల్లి ఉత్సవాలు జరుపాలన్న ప్రతిపాదన అనేది బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సోనియా జన్మదినాన తెలంగాణ తల్లి ఉత్సవాలు జరిపితే తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు గోషిస్తాయన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపకపోవటంపై ఉన్న మతలబ్ ఎంతో సిఎం రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ విగ్రహం మార్పులో తెలంగాణ అస్తిత్వం తెలంగాణకు ప్రతీక అయిన బతుకమ్మ పెట్టకపోవటం తెలంగాణను అవమానించినట్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రచారంలోని శ్రద్ధ తెలంగాణ ప్రజలపై లేదని డిల్లీ కాంగ్రెస్ పెద్దలను జోకడంలోనే వారు సంవత్సర కాలం గడిచిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు ఎగరవేయడానికే సర్వే పేరుతో ఉత్సవాల పేరుతో కాలయాపన చేస్తుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన గ్యారెంటీల అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురిలోని విద్యావనరుల కేంద్రంలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, మధుకర్ రెడ్డి, ప్రభాకర్, మహేష్, ఎంఎన్‌వో శంకయ్య, ఐఈఆర్‌పి స్వప్న లక్ష్మి, సిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు విద్యార్థి ఎంపిక

### అభినందించిన ఉపాధ్యాయులు

ప్రజాపక్షం/జగిత్యాల : ఈనెల ఆరు ఏడు తేదీలలో ఓల్డ్ హైస్కూల్లో జగిత్యాలలో జరిగిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డు 2023 2024 పోటీలలో రాష్ట్ర స్థాయికి ఓల్డ్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న పెద్ది గౌతమ్ రాజ్ తయారు చేసిన ఆటోమేటెడ్ కంట్రోల్ సిస్టం ఫర్ ఎయిర్ పొల్యూషన్ డిటెక్షన్ సిస్టం ఇన్ వెహికల్స్ ఈనెల చివరి వారంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది ఎంపికైన విద్యార్థికి ఓల్డ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ చంద్రకళ, గైడ్ టీచర్ ఆనందరావు ,ఉపాధ్యాయులు విద్యా దేవి ,సూర్యప్రకాష్, పద్మ, శ్రీనివాస్, అరుణ, సురేందర్ ,మల్లికార్జున్, సజీవయ్యపాల్గొన్నారు.

## అక్రమంగా ఇండ్లు నిర్మించిన వారిపై చర్య తీసుకోవాలి

ప్రజాపక్షం /బాన్సువాడ :బాన్సువాడ మునిసిపల్ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన రెండు ఇండ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతు సోమవారం బిజెపి నాయకులు సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టు కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో గుత్తేదారు అదనంగా రెండు ఇండ్లు నిర్మించడం జరిగిందని, నిర్మించిన ఇండ్లను ఇటీవల అధికార పార్టీకి చెందిన వ్యక్తి, మరొకరు మీడియా ప్రతినిదికి రెండు ఇండ్లను కట్టబెడుతున్నారని, ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా కబ్జా చేయడమే కాకుండా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన వాటిపై సమగ్రంగా విచారించి ప్రభుత్వ స్థలాలను అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. పట్టణంలో భువన్ సర్వే ద్వారా అదనంగా పన్నులు విధిస్తు, ప్రజలకు వంద రూపాయలకు ఉన్న పన్నును, వెయ్యి రూపాయలకు పెంచి వసూలు చేస్తున్నారని, సర్వే వందశాతం పూర్తయిన తర్వాతనే పన్నులు వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తుప్తి ప్రసాద్, సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన కార్యదర్శులు

**ప్రజాపక్షం/రామగిరి :** గ్రామ కార్యదర్శుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి అదనపు కలెక్టర్ అరుణ శ్రీ కి పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఇతర శాఖల పని చేసే కార్యదర్శులకు సర్వేలకు కొన్ని లక్షణాలు మినహాయింపులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ముఖ్యంగా కార్యదర్శులు ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దరఖాస్తుల స్వీకరణ వాటిని ఆన్లైన్ చేయడం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చేయడం మిషన్ భగీరథ ఇంటింటి నల్ల సర్వే నిర్వహించడం ఎల్ఆర్ఎస్ సర్వే నిర్వహించడం ఇటీవల నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగడన సర్వేలో కీలకపాత్ర కార్యదర్శులు అని పేర్కొన్నారు. అలాగే డేటా ఎంట్రీ లో కార్యదర్శులు కీలకపాత్ర వహించారని విధులు మరియు డేటా ఎంట్రీ విధులు విజయవంతంగా చేశామని వారి పేర్కొన్నారు. గత పది నెలలుగా గ్రామాలలో పాలకవర్గాలు లేకపోయినా నిధులు లేకపోయినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్థిక భారాన్ని లోనే కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజల అన్ని సౌకర్యాలను తీరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రకారం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల సహకారం చేయడానికి తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూనే 5 ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను తమరి ద్వారా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి చేరవేయాలని గ్రామ కార్యదర్శులకు ఎంపీడీవో మరియు ఎంపీవోలు పూర్తి సహకారం అందించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శిలకు పనుల పై ఒత్తిడి తీసుకురాకూడదని సర్వే వంటి కార్యక్రమాలను పండుగ వేళ ఆదివారాల్లో మినహాయింపు ఇవ్వాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 4 గా నియామకమైన వారికి ఎఫెక్టివ్ డేట్ ఆఫ్ అపాయింట్మెంట్ తో పాటు నాలుగు సంవత్సరాల సర్వీస్ కలపాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఈ సంతోష్ , సలావత్ భద్రు, కే కిరణ్ , ఎండి షావుద్దీన్ , కే రాజేష్ కుమార్ , రమేష్ , శిరీష , నవ్య విజయలక్ష్మి , అంజలిధర్ లు పాల్గొన్నారు.

## పని భారం తగ్గించాలని వినతి



**ప్రజాపక్షం/ హాజీపూర్ :**పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించి పని భారం తగ్గించాలని కోరుతూ కార్యదర్శులు ఎంపిడిఓ కొండయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, తమకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే విషయంలో టార్గెట్‌లు పెట్టడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, ఇతర శాఖల పనులను కూడా తమతో చెపించడం వలన పని భారం పెరుగుతుందని, పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించాలని అన్నారు. వినతి పత్రం అందజేసిన హాజీపూర్ మండల పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## బాధితుడికి చెక్కు అందజేత..



**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణ బిజెపి కార్యాలయంలో నియోజవర్గం ఎమ్మెల్యే,రామారావు పటేల్ కృషితో బాసర గ్రామానికి చెందిన గుండ్ల విజయకు సీఎం రీలీఫ్ పండ్ చెక్కును మాజీ సర్పంచ్.సతీష్ రావు చేతుల మీదుగా అందజేసారు.గత కొన్ని రోజులుగా గంగపుత్రుడి కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే..పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎమ్మెల్యే రామారావు పటేల్ అహర్నిశలు కృషి చేస్తున్నారని,ఆయన అసెంబ్లీలో మిజీ. ఉండడంతో బాధితులకు చెక్కును అందజేయడం జరిగిందని మాజీ సర్పంచ్ సతీష్ రావ్ తెలిపారు.

## రుణమాఫీ కాలేదని కలెక్టర్‌కు వినతి పత్రం..



**ప్రజాపక్షం/బైంసా :**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది.అయితే హామీల అమలు లో మాత్రం ప్రభుత్వం వెనకబడుతుంది.రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదు.చాలా మంది రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న రైతు రుణమాఫీలో భాగంలో తమకు రుణమాఫీ కాలేదని బైంసా మండల వాలేగాం గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు తమ సమస్యను విన్నవించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.రెండు లక్షల పైన ఉన్న దాదాపుగా 150 మంది రైతుల కుటుంబంలో భార్యకు రెండు లక్షలు భర్తకు రెండు లక్షలు ఉన్నందున రైతులకు కుణమాఫీ కాలేదు.ఇంతకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా వచ్చింది.కానీ రెండు లక్షలు పై బడిన వారికి రుణమాఫీ అయిన వారికి ఇప్పుడు కూడా వచ్చింది.కానీ రెండు లక్షలు పై బడిన వారికి రుణమాఫీ కాలేదు.రైతులు రుణాలను బ్యాంకులో కట్టినా కూడా తమకు ఇప్పటికీ రుణ మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులందరికీ సకాలంలో రుణమాఫీ పూర్తయ్యేలా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి నాయకులు దిగంబర్ పటేల్,పోతన,మాజీ ఎంపిటిసి మాణిక్ రావ్,భుజంగరావు,మారుతి పటేల్,శ్యామ్ రావు పటేల్,గోపాల్ పటేల్,రమణారెడ్డి,బాబు,కృష్ణ,పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ హాజీపూర్ :**విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాలను సాధించడం కోసం కష్టపడాలని హాజీపూర్ మండల తహశీల్దార్ అన్నారు. సోమవారం యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం బంగారు భవిష్యత్తుకు బాటలు వేదాం అనే నినాదంతో ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లను మండల తాసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, డిప్యూటీ తాసిల్దార్ గాంధ్ర హరిత చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :**ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పని భారం పెరుగుతోంది..

### మండల పంచాయతీ కార్యదర్శి అధ్యక్షుడు ఆనంద్ రావు.



**ప్రజాపక్షం/ముధోల్ :**గ్రామాల అభివృద్ధి కోసం పని చేసే తమను ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్ల పేరుతో సర్వే చేపట్టాలని అధిక భారం వేస్తోంది.మండల పంచాయతీ సెక్రెటరీ అధ్యక్షుడు ఆనంద రావు పటేల్ సోమవారం ఎంపీడీఓ శివకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఇప్పటికే గ్రామభివృద్ధిలో అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నామని తెలిపారు.ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించాలని కోరారు.ఉన్న తధికారులు సైతం తాము చేస్తున్న కష్టాన్ని గుర్తించాలన్నారు.తమకు ఇప్పటికే పని భారం ఎక్కువైందని గుర్తించాలన్నారు.పనికి తగిన వేతనం లభించేలా ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని కోరారు.

## బదిలీపై వెళ్లిన ఎంఇఒకు సన్మానం



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల విద్యాధికారిగా సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన అంబటి వేణుకుమార్‌ను ప్రస్తుత మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ ఆద్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట పాఠశాలలో విద్యా ప్రమాణాలు బలోపేతానికి కృషి చేశారన్నారు. విధ్యార్థుల ఎన్‌రోల్‌మెంట్, ఉపాధ్యాయుల హాజరు, మౌలిక వసతుల కల్పనకు శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఇంటి సర్వేలో పంచాయతీ కార్యదర్శులకు మిసహాయింపు ఇవ్వాలి

**ప్రజపాక్షం/దిలావర్పూర్ :**పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సోమవారం దిలావర్పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గోవర్ధన్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తవుతున్న తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి విధుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ..

**ప్రజాపక్షం/లక్ష్మ ణ చందా :**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రభుత్వ,కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు బయో సైన్స్ టాలెంట్ టెస్ట సోమవారం నిర్వహిచడం జరిగింది.ఇంగ్లీష్ మీడియం నుంచి ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన శృతిక జడ్పీఎస్ఎస్ వద్యాల్,రామ్ చరణ్ జెడ్పీఎస్ఎస్ లక్ష్మ ణచందా,తెలుగు మీడియం నుంచి ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన అనుష్క,రశ్మిత జెడ్‌పిఎస్ఎస్ పీచర విద్యార్థులను హెడ్మాస్టర్ రాజునాయక్ విద్యార్థులను అభినందిస్తూ టాలెంట్ టెస్టులలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని మాట్లాడారు.బయెసైన్స్ ఫోరం తరపున పరిశీలకులుగా గంగా సురేష్,వేముల సుదర్శన్ మండల ఇన్చార్జి గా రామేష్ గౌడ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,నారాయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐఎం నాయకుడు సోమవారం నిరసన చేపట్టారు.గత ప్రభుత్వం అనుసరించిన ధోరణిని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నూతన్ కుమార్,

## సస్పెన్షన్ ఎత్తివేయాలని ధర్నా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ఈనెల 16న కలెక్టర్ కార్యాలయం ముందు టీ.పీ.టీ.ఎఫ్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ఆరేపల్లి విజయ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కరపత్రాలు విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ధర్మారావు,రాష్ట్ర కౌన్సిలర్ కె.రఘు,కాళ్ల ప్రభాకర్,వాజిద్ అహ్మద్ ఖాన్,ఉమేందర్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసిన మహిళ



**ప్రజాపక్షం/నర్సాపూర్ జి:** మండల కేంద్రంలోని బసంతి చెరువులో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న ఘటన సోమవారం జరిగింది.స్థానికుల తెలిపిన వివరాల మేరకు ఓ గుర్తు తెలియని మహిళ చెరువులో దూకగా గమనించి బయటకు తీసి అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించామని,పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# 11 తులాల బంగారం, 80 తులాల వెండి 28 వేలు నగదు చోరీ



**ప్రజాపక్షం/రామగిరి:** కమాన్ పూర్ మండల కేంద్రంలో బిల్లా రాజయ్య ఇంట్లో చోరీ జరగగా దొంగలు 11 తులాల బంగారం 80 తులాల వెండి తోపాటు 28 వేల రూపాయల నగదును దొంగలు తస్కరించారు.పక్షం రోజులు గడవకముందే కమాన్ పూర్ మండల కేంద్రంలో మళ్లీ చోరీ జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్టు ఆఫీస్ వీధిలో గల బిల్లా రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పాడ్డారు. నవంబర్ 27న హైదరాబాద్ లో ఉంటున్న కుమారుడు ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి 9:30 గంటలకు ఇంటికి చేరుకున్నారు.ఇంటి ముందు గెట్ తీసి ఇంట్లోకి వెళ్ళగానే ఇంటి తలుపులకు గల తాళం.. పగల గొట్టబడి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగ ఇంట్లో బెడ్ రూమ్ తాళం పగలగొట్టి ఉండడంతో పాటు బీరువా పగలగొట్టి అందులోని బట్టలు బయట పడేసే ఉన్నాయి. బీరువాలో దాచుకున్న 11 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ, 30 వేల నగదు దొంగిలించుక పోయారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు గోదావరిఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ లు పోలీస్ సిబ్బంది తో ఇంట్లో ఇంటి పరిసరాలను పరిశీలించారు. అలాగే జాగిలాలను తీసుకువచ్చి పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్ తీసి పంపించారు. 15 రోజుల క్రితం సాగి అంజలి ఇంట్లో చోరీ జరిగింది. ఒకే వాడలో రెండు దొంగతనాలు జరగడంతో చర్చనీయాంశంగా మారింది.

## విద్యుత్‌ఘాతంతో గొర్రెలు మృతి



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో గెల్లు చంటయ్య యాదవ్‌కు చెందిన రెండు గొర్రెలు విద్యుత్తుద్ఘాతానికి గురై సోమవారం మృతి చెందాయి. బ్రహ్మణపల్లి శివారులో 33/11 కెవీ విద్యుత్తు తీగె తెగి కింద పడింది. అదే సమయంలో అటూ వైపుగా మేతకు వెళ్లిన గొర్రెలపై తెగిన విద్యుత్తు తీగె పడగా అక్కడికక్కడే మరణించాయి. తనకు నష్ట పరిహారం అందించాలని బాధితుడు ఎన్పీడీసీఎల్ అధికారులను కోరుతున్నాడు.

## స్థానిక అవసరాలకు ఇసుక అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం,పారుపల్లి, అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల్లోని మానేరు వాగు నుండి ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు గృహ నిర్మాణాల కోసం మానేరు వాగు నుండి ఇసుకను ఉచితంగా తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీహర్షకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచ్ లు సంపత్ రావు, మహేందర్ యాదవ్, వాజీదు పాషా, జితేందర్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## విద్యా రత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన కళాధర్ రెడ్డి



**ప్రజాపక్షం/ రామగిరి :** హైదరాబాదులోని నాచారంలో గల బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ కార్యాలయంలో జరిగిన సెలక్షన్లో రామగిరి మండల కేంద్ర నికి చెందిన రామగిరి విద్యాసంస్థ యజమాని కాదరా కళాధర్ రెడ్డికి విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ ఎంపిక పత్రాన్ని నేషనల్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ, మరియు భూంపల్లి జ్యోతి చేతుల మీదుగా ఎంపిక పత్రాన్ని అందుకొ గా ఈనెల 15 న ఢిల్లీలో విద్యారత్న నేషనల్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగంలో ఉన్నప్పుడు సామాజిక సేవలో గాని లయన్ క్లబ్ తరపున ,తెలంగాణ ఉద్యమంలో ,విద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఉద్యమ చైతన్య గాని విద్యారంగంలో పాఠశాల తరపున అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు మెదడువాపు వ్యాప్తి చెందుతున్న క్రమంలో బెల్లడోనా మాత్రలు ఉచిత పంపిణి గతంలో అనాధ పాఠశాలలకు అంద విద్యార్థుల పాఠశాలకు పాఠశాల తరపున విరాళాల సేకరణ దేశంలో సంభవించిన భూకంప బాధితుల కొరకు మహారాష్ట్ర లాతూర్ కు సేకరించిన డబ్బులు పంపడం కానీఅంటరానితనము నిర్మూలనలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కార్యక్రమం మూఢనమ్మకాలపై అనేక కార్యక్రమాలు లైన్స్ క్లబ్ తరపున కార్యక్రమాలు చేయడం గుర్తించి ఈ వార్డుకు ఎంపిక చేయడం జరిగిందని కళదార్ రెడ్డి తెలిపారు.

## ఇన్ని రోజులుగా ప్రజలను మోసం చేసిన చెన్నమనేని రమేష్ బాబు

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీ పౌరుడైనటువంటి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, ఇన్నేళ్లుగా భారత దేశ పౌరుడిని అని నమ్మిస్తూ ప్రజలను మోసం చేసి గతంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారని హైకోర్టు తీర్పుతో తను దాచి ఉంచిన అభద్దాలు, బట్టబయలు అయినాయని అన్నారు. ఇన్ని రోజులుగా ప్రజలను మోసం చేసినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, నాగభూషణం, మల్లేశం, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, మల్లేశం, బొర్ర రవీందర్, దేవరాజు, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, అవదూత శ్రీధర్, దేవరాజ్, కార్తీక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సింగరేణి రక్షణ పక్షోత్సవాలు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని సింగరేణి 1, 3వ ఇంక్లైయిన్‌లలో 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అథితులుగా కార్పొరేట్ జీఎం(ఐఅండ్‌పీఎం) ప్రొగ్రాం కన్వీనర్ బత్తుల శ్రీనివాస్, ఆర్జీ1 జీఎం లలిత్‌కుమార్‌లు హాజరై రక్షణ జెండా ఎగురవేశారు. ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈనెల 9న ప్రారంభమైన ఈ ఉత్సవాలు 17 వరకు జరుగుతాయన్నారు. రక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, కమిటీ సభ్యులు శ్రీనివాస్, బాలాజీరావు, జనార్ధన్, జయంత్‌కుమార్, పోశమల్లు, డీజీఎం(సేఫ్టీ) సాయిప్రసాద్, ఏజెంట్ రమేష్, కాలరీ మేనేజర్ రమేష్, శ్రీనివాస్, సంక్షేమాధికారి ఇక్బాల్‌లు పాల్గొన్నారు.

## ఎట్టకేలకూ అంతర్గాం ఆస్పత్రి వద్ద 108 వాహనం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవరణలో 108 అంబులెన్సు వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి మండలంతోపాటు నూతన మండలం ఏర్పడినప్పటికి అంతర్గాం మండల ప్రజలు 108 సేవలు అందక ఇబ్బందులకు గురయ్యారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకొని మండలానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని మంజూరు చేయించారు. గత 4 రోజులుగా ఈ వాహనం అందుబాటులో ఉంటుంది. అధికారింగా లాగిన్ కూడ కావడంతో త్వరలో ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఈ వాహనాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి ఉదయ్ కిరణ్ తెలిపారు. వాహనం ఏర్పాటుతో ఇక మండలంలోని 20 గ్రామాల ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందనున్నాయి. ఎన్నో ఏళ్లుగా 108 అంబులెన్సు సేవలు అందుబాటులో లేకపోవడంతో సకాలంలో వైద్య సేవలు అందక ప్రజలు ప్రాణాలు కోల్పోయ్యారు. పాముకాటుకు గురైన, ఆత్మహత్య యత్నానికి పాల్పడిన, రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారిని అదుకునేందుకు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలోని గోదావరిఖని, బసంత్‌నగర్, కమాన్‌పూర్, పెద్దపల్లిల నుంచి 108 వాహనాలు రావాలి. పెద్దంపేట, కుందనపల్లిల వద్ద రైల్వేగేట్లు పడి 108 వాహనాలు సకాలంలో గ్రామాల్లోకి రాలేకపోయ్యేవి. ఒకవేళ వచ్చిన రైల్వేగేట్ల కారణంగా తిరిగి సకాలంలో వెళ్లలేకపోయేవి. క్షతగాత్రులను తరలించే ఆటోలు, కారులు, ద్విచక్ర వాహనాలు కూడ రైల్వేగేట్ల వరకు మాత్రమే వచ్చి ఆగేవి. సమీప ఎల్లంపల్లి డ్యామ్ రహదారి మీదుగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి క్షతగాత్రులను తరలించిన ఫలితం లేకుండా పోయేది. తమకు అందుబాటులో 108 వాహనం ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఇక్కడి ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. వాహనం ఏర్పాటు చేయడం వల్ల ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులుతీసుకుని మోసం: ప్రజావాణిలో ఫిర్యాదు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నుంచి వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించి జిల్లా వైద్యారోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసి న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో బాధితురాలు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన నజియాసుల్తానా దగ్గర రూ.40వేలు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా పుట్ట లింగస్వామికి చెల్లించామన్నారు. ఈ విషయమై నజియా సుల్తానా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు స్వప్నతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగం కోసం దరఖాస్తు పెడితే నా వ్యక్తిగత వివరాలు, నా ఫోన్ నెంబర్ పుట్ట లింగస్వామి ఆఫీస్ నుంచి తస్కరించి నా ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి మీ జాబ్ అప్లికేషన్ రిజెక్ట్ లిస్ట్‌లో ఉందని, మీకు ఉద్యోగం రావలంటే లక్షన్నర ఖర్చవుతుందని నమ్మించి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. మోసం చేస్తున్న ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని 1వ టౌన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు









**ప్రజాపక్షం/రామడుగు :** యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అను పురం పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా దేశ్‌రాజ్‌పల్లిలోని ప్రశాంతి భవన్ అనాథ ఆశ్రమ చిన్నారులకు స్వీట్లు, పండ్లుతో పాటు భోజనానికి సరిపడా వంట సరుకులను అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. గోపాల్‌రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల, మాజీ సర్పంచ్ కోల రమేష్, బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఇల్లంద కుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలె రామా రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు ఇల్లందకుంట మండలం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, పొనగంటి రవి, పూదరి శివ, కౌన్సిలర్ పొనగంటి రాము, మహిళా ప్రెసిడెంట్ రేణుక,నాయకులు తదితరులున్నారు.

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు గడ్డం శ్రీనివాస్, దుబ్బాసి కు మార్, యాస్వాడ రాజ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, మండల కాం గ్రెస్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిపాక రాకేష్, తదితరులున్నారు.

**ప్రజాపక్షం/చొప్పదండి:** ఎఐసిసి అగ్రనేత తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లాల అఖిల్‌తో పాటు పలు వురు నేతలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కౌన్సిలర్లు పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు తదితరులున్నారు.

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** సోనియా గాంధీ 79వ జన్మదిన పురస్కరిం చుకొని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేర కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ టిపిసిసి కార్యదర్శి భూషణ వేణి రమేష్ గౌడ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు భూత గడ్డ సంపత్, తూముల సుభాష్ ,ప పుష్పకళ శ్రీమాన్, పైడా పద్మా రవి ,మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ ,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలిపాక శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల సంతోష్ తిరుమల రావు,పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామగిరిః** ఎఐసిసి అగ్ర నాయకురాలు, తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కాం గ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కేం ద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పుట్టినరోజు సందర్భం గా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి, మల్యాల రామచంద్రం గౌడ్ , పిన్ రెడ్డి కిషన్ రెడ్డి,బొల్లంపల్లి తిరుపతి గౌడ్, బోల్లపల్లి శంకర్ గౌడ్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోర్తాడ్ః** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుక లను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఒకరినొక్కరూ మిఠాయిలు తినిపిం చుకున్నారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నందిపేట్** నందిపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక చేసుకున్నారు. మంద మహిపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు పిప్పర సాయిరెడ్డి, ఇసూబ్, దమ్మాయి శ్రీను, గొజ్జి రాజేందర్, దేవిదాస్ గౌడ్, వైఎస్ గంగాధర్, దూడ వెంకటేశ్, మన్నూర్ భూమేష్, హైమద్, సిద్దాపూర్‌శ్రీను, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ధర్మపురి :** శ్రీమతి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక నందీ చౌక్ వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, పట్టణ శాఖ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మ ణ్, జక్కు రవీందర్, కుంట సుధాకర్, సంగ నర్సింహులు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చిన తెలంగాణ తల్లి ఎఐసిసి అధినేత సోనియా గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు.

నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎం సీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, యూత్ మం డలాధ్యక్షులు పురం శెట్టి గౌతమ్ రాజ్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, మాజీ సర్పంచ్ లు గంగాధర్, సత్య నారాయణ గౌడ్, పద్మా వెంకటేశం, రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** 60ఏండ్ల తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ ప్రధాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, ఫిషర్‌మెన్ మండల అధ్యక్షులు నంద కిషోర్, సేవాదళ్ అధ్యక్షులు గూడా సోల్లు ముత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, రెబ్బటి మల్లేష్ యాదవ్, కనక దినేష్ తదితరులు ఉన్నారు.

## అండగా ఉంటాం.. అభివృద్ధి చేసి చూపిస్తాం

*** జువ్వాడి నర్సింగ రావు**

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజ లందరికి అందేలా అండగా ఉండి గ్రామాలన్నింటిని అభివృద్దే ధ్యేయంగా చేసి చూపిస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో నర్సింగరావు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే వేలాది కోట్ల రూ.ల నిధులు విడుదల చేసి రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగానే మల్లాపూర్ మండలానికి 12.50 కోట్ల నిధులను కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గొండ రాజేందర్, ఏఎంసి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నల్ల బాపురెడ్డి, నల్ల రాజన్న, భూపెల్లి దేవయ్య, నాగార్జున రెడ్డి, వెంకట్ రెడ్డి, రౌండ్ల రాజరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిామా నాసారి, వేములవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అవధూత రజినీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్, సీనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజరి రమేష్, మహేష్, బొడ్డు ప్రశాంత్ కుమార్, గొంటి శంకర్, నాగుల సంపత్, జెట్టి శేఖర్, మహేష్, అన్నపూర్ణ, మొగిలి సుజాత, పద్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సోనియా గాంధీ వల్లే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయిందని లేకుంటే నేటికి కూడా ఏర్పాటు కష్టమే అయ్యేదని, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ అన్నారు. సోమవారం టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సిరిసిల్ల కోర్టు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ వేడుకలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పవరం అనిల్, వివేక్, గోడిశెల భగవాన్, కరుణాకర్, అన్సర్ అలీ, బొద్దుల రాజేష్, కిషోర్, యమున, జైశ్వర్య, అంజూష, లీగల్ సెల్ బృందంతదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** తెలంగాణ ఇచ్చిన ఘనత యూపిఏ చైర్ పర్సన్ సోనియమ్మదేనని రాజన్నసిరిసిల్లా ఇంచార్జ్ కేకే మహెందర్‌రెడ్డి అన్నారు.సోమవారం














ఎల్లారెడ్డిపేట మండలంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతో పాటుగా బొప్పాపూర్‌గొల్లపల్లి పురవీధుల గుండా బైక్‌ర్యాలీ తీశారు. కేకే మహెందర్‌రెడ్డి మృత్యుంజయం పంతులు కేక్‌ను కట్ చేసి స్వీటును పంచుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అరటి పండ్లను, బ్రెడ్, బిస్కట్లు రోగులకు పంచారు. కార్యక్రమంలో ఏఎంసీ సబేరాబేగం, జిల్లా నాయకులు షేక్‌గౌస్, దొమ్మాట నర్సయ్య, వంగగిరిధర్‌రెడ్డి, నేవూరివెంకట్‌రెడ్డి, సుడిద రాజెందర్,సద్ది లక్ష్మారెడ్డి,బండారిబాల్‌రెడ్డి, కొత్తపల్లి దేవయ్య, రాజునాయక్, పాల్గొని మాట్లాడారు.